క్లుప్తంగా

'బీజేపీది అప్రజాస్వామిక పాలన'

ఖమ్మంమయూరిసెంటర్: పదకొండేళ్లుగా బీజేపీ దేశంలో అప్రజాస్వామిక పాలన సాగిస్తోందని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన మాట్లాడుతూ.. బీజేపీ అధికారంలోకి వచ్చేందుకు అనేక ప్రాంతాల్లో హామీలు ఇచ్చి దొడ్డి దారిన అధికారంలోకి వచ్చిందని ఎద్దేవా చేశారు. అధికారంలోకి వస్తే ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, నల్లధనం వెలికితీస్తామని, పేదల అకౌంట్‌లో రూ.15 లక్షలు జమ చేస్తామనే బూటకపు మాటలు చెప్పి అధికారాన్ని పొందిందన్నారు. ఇప్పటి వరకు ఒక్క హామీని కూడా అమలు చేయకపోగా ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తోందని ఆరోపించారు.

శాంతియుతంగా నిరసన తెలిపితే కేసులా?

ఖమ్మంమయూరిసెంటర్: శాంతియుతంగా తమ నిరసనను ప్రభుత్వానికి తెలియజేస్తే పోలీసులు కేసులు నమోదు చేయడం ఆక్షేపణీయమని సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శాంతియుతంగా కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేసే పోలీసులు ఎందుకు కేసులు నమోదు చేశారని ప్రశ్నించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు కానీ ప్రజలకు, ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలిగించలేదని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ల వద్ద ఆందోళనలు జరిగాయని ఒక ఖమ్మంలోనే కేసులు నమోదు చేయడం శోచనీయమన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తమ ఆందోళనలు కొనసాగుతూనే ఉంటాయని తెలిపారు.

ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు చెల్లించండి

ఖమ్మంమయూరిసెంటర్: రాష్ట్రంలోని మైనార్టీ గురుకులాల్లో పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్, డైలీవేజ్ ఉద్యోగులకు మూడు నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర హజ్ కమిటీ మాజీ మెంబర్, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ షేక్ మక్బూల్ డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఆయన మాట్లాడుతూ.. ఇప్పటికే ఉద్యోగులు పాఠశాల ప్రిన్సిపాల్స్‌కు, ఆయా శాఖల జిల్లా సంక్షేమ శాఖ అధికారులకు జీతాల విడుదలకు చర్యలను తీసుకోవాలని కోరుతూ ప్రభుత్వం దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లాలని వినతి పత్రాలు అందజేసినట్లు తెలిపారు.

పాలాభిషేకం



పాలాభిషేకం చేస్తున్న నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: ప్రకాష్‌నగర్ నుంచి ధంసలాపురం వరకు మున్నేటికి ఇరువైపుల రిటైనింగ్ వాల్ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేసినందుకు గాను రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గజ్జల లక్ష్మీ, గజ్జల వెంకన్న, అంకాల వీరభద్రం, సుంకర సతీష్ వర్మ, చైతన్య కుమార్, కనకయ్య, సలీం, ఏపూరికృష్ణ, లింగయ్య, వెంకటేశ్వర్లు, వెంకటరమణ, సుధాకర్, శ్రీను, బాలరాజు, అంజి తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	ఘాటి
వినోద	కొత్తలోక, మహావతార్ నర్సింహా
సాయిరాం	మదరాసి
ఆదిత్య	ద కంజూరింగ్: లాస్ట్‌రైట్స్
శ్రీనివాస	లిటిల్ హార్ట్స్, వార్ 2

- ఖమ్మంగాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	32	బచ్చలికూర	4
వంకాయ	30		20
బెండకాయ	16	పాలకూర	3
పచ్చిమిర్చి	56		20
కాకర	40	చుక్కకూర	3
బోడ కాకర	100		20
బీర	50	తోటకూర	4
దొండ	48		20
పొట్లకాయ	40	గోంగూర	4
చిక్కుడు	50		20
గోరుచిక్కుడు	40	మెంతికూర	3
క్యాబేజీ	20		20
క్యాలీఫ్లవర్	45	కొత్తిమీర	1
ఆలుగడ్డ	22		40
చామగడ్డ	30	పుదీన	1
క్యారెట్	40		20
బీట్‌రూట్	36	-ఖమ్మం వ్యవసాయం	

దారులన్నీ చిమ్మ చీకట్లోనే..

ఏ పల్లె చూసినా అంధకారమే..

- గ్రామాల్లో వెలగని వీధి దీపాలు
- నిర్వహణ అస్తవ్యస్తం
- బయటకు రావడానికి జంకుతున్న జనం
- అధికారులు స్పందించాలని వేడుకోలు



నేలకొండపల్లిలో వెలగని వీధి దీపాలు

నేలకొండపల్లి: పంచాయతీలు నిధుల లేమితో కొట్టుమిట్టాడుతున్నాయి. చివరకు వీధి దీపాలు కూడా సరిగ్గా వెలగని పరిస్థితి నెలకొంది. ఇటీవల కురుస్తున్న వర్షాలకు ఒక పక్క పారిశుద్ధ్యం చర్యలు కానరాక.. మరో పక్క వీధి దీపాల సమస్య వెంటాడుతోంది. పరిష్కారం చర్యలు తీసుకోవాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. అంతేకాకుండా చిన్నచిన్న సమస్యలు సైతం పరిష్కారానికి నోచుకోవడం లేదు. విద్యుత్ స్తంభాలకు ఏర్పాటు చేసిన వీధి దీపాలు పలు చోట్ల వెలగక, మరికొన్ని చోట్ల పాడయ్యాయి. ఇంకొన్ని తరుచూ వెలగుతుండటంతో నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. దీంతో చీకటి పడిందంటే వీధుల్లో అంధకారం నెలకొంటుంది. గ్రామాల్లో వీధి దీపాల నిర్వహణ సంబంధిత అధికారులు పట్టించుకోకపోవటంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. దీపాలు పనిచేయని చోట కొత్తవి ఏర్పాటు చేయకపోవటంతో వీధుల్లో చీకట్లు కమ్ముకుంటున్నాయి. చీకటి పడిందంటే దీపాలు వెలగక ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావటానికి జంకుతున్నారు. ముఖ్యంగా కురుస్తున్న వానలకు తోడు పారిశుద్ధ్యం లోపించటంతో విష పురుగులు సంచరిస్తున్నాయని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. అంతే కాకుండా అధ్వానంగా రోడ్లు ఉండటంతో ఎక్కడ గుంత ఉందో తెలియక రాత్రి పూట ప్రయాణమంటేనే వాహనదారులు భయపడుతున్నారు. గ్రామాల్లో సంబంధిత పంచాయతీ కార్యదర్శులకు వీధి దీపాల సమస్యను ప్రస్తావిస్తున్నా నిధులు లేవని అధికారులు చేతులెత్తేస్తున్నారు. సిబ్బంది దృష్టికి తీసుకెళ్తే పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

ఎక్కడ తెచ్చి పెట్టాలంటున్న కార్యదర్శులు

పంచాయతీ పాలకవర్గాలు పదవీ కాలం ముగిసినప్పటి నుంచి పంచాయతీ కార్యదర్శుల పైనే భారం పడుతుంది. పేరుకే స్పెషల్ ఆఫీసర్లు ఉన్నారు కానీ నిధుల సంగతి మాత్రం పట్టించుకోకపోవటంతో కార్యదర్శులకు తప్పటం లేదు. దీంతో అందినకాడికల్లా అప్పులు తెచ్చి పంచాయతీ సమస్యల పరిష్కారానికి ఖర్చు పెట్టారు. కనీసం ఇప్పటి వరకు రూ.1 లక్ష పైనే అప్పులు చేశారు. ఇక వారికి అప్పు కూడా పుట్టటం లేదని వాపోతున్నారు. వీధి లైట్లు అందించే వ్యాపారులు కూడా ఇటు వైపు చూడటం లేదని, ఇంకా ఎక్కడ తెచ్చి పెట్టాలని పలువురు పంచాయతీ కార్యదర్శులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కానీ ప్రజలు గ్రామాల్లో తిరుగుతున్న సమయంలో తమను నిలదీస్తున్నారని తప్పించుకునే పరిస్థితిలు ఉన్నాయని వాపోతున్నారు.

ఎవరూ పట్టించుకోవడం లేదు



కొన్ని రోజులుగా వీధి దీపాలు వెలగడం లేదు. సాయంత్రం ఆరు గంటలకు గ్రామమంతా చీకటిగా మారిపోతుంది. దీపాలు పాడైపోయి చాలా రోజులైతున్నా పట్టించుకునే వారు లేరు. అంధకారం కారణంగా రాత్రి పూట అత్యవసరమైతే బయటకు రావాలంటే ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు పట్టించుకోండి.

– పాల్తీయ శ్రీనివాసరావు, మంగాపురంతండా

ప్రభుత్వం తీరు మారాలి



వీధి దీపాల నిర్వహణ విషయంలో ప్రభుత్వం తీరు మారాలి. అసలే ఒక పక్క వర్షాల వలన రహదారులు దెబ్బతింటున్నాయి. మరో పక్కవీధి దీపాలు లేకుంటే ప్రజలు ఎలా బయటకు వస్తారు. కనీసం అత్యవసరంగా భావించి ప్రత్యేక నిధులు కేటాయించి అంధకారంలో ఉన్న గ్రామాల్లో వీధి దీపాలను వెలిగించాల్సిన అవసరం ఉంది.

– కమనద ప్రవీణ్, తిరుమలాపురం

వీధి దీపాల ఏర్పాటుకు చర్యలు



మండలంలో ఎక్కడైనా వీధి దీపాలు వెలగకుంటే వెంటనే స్థానిక కార్యదర్శులను ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశాం. ప్రజలకు ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకుంటున్నాం. అదే విధంగా పారిశుద్ధ్య పనులు ఎప్పటికప్పుడు చేపడుతున్నాం.

– ఎం.యర్రయ్య, ఎంపీడీఓ, నేలకొండపల్లి

ప్రణాళికతో మున్సిపాలిటీ అభివృద్ధి

- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఖమ్మంరూరల్: ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న ప్రాంతం కొత్తగా ఏర్పడ్డ మున్సిపాలిటీ ఏదులాపురం అభివృద్ధికి ప్రణాళికాయుతంగా చర్యలు చేపట్టనున్నట్టు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ మేరకు మద్దులపల్లిలో రూ.69 లక్షలు, తెల్దారుపల్లిలో రూ.1.54 కోట్లతో నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణానికి మంత్రి మంగళవారం శంకుస్థాపన చేశారు. తెల్దారుపల్లిలో అర్హులైన 24మందికి ఇండ్ల స్థలాల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ఎంతో పాటుపడుతోందని, అందులో భాగంగానే ప్రతీ గ్రామంలో సీసీరోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం మొదటి విడతగా పాలేరు నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చిందని, త్వరలో రెండో విడత ఇస్తామని, ఎవరూ ఆందోళన చెందొద్దన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భైరు హరినాథ్‌బాబు, ఖమ్మం ఆర్డీఓ నర్సింహారావు, ఆర్అండ్‌బీ ఈఈ పవార్, రూరల్ తహసీల్దార్ పి.రాంప్రసాద్, నాయకులు పాల్గొన్నారు.



సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి పొంగులేటి

15 నాటికి సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తి

నేలకొండపల్లి: నేలకొండపల్లి నుంచి తిరుమలాపురం వరకు సెంట్రల్ లైటింగ్ పనులు ఈనెల 15నాటికి పూర్తి చేయాలని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. సెంట్రల్ లైటింగ్ పనులపై మార్కెట్ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, నాయకులు కొడాలి గోవిందరావు, కుక్కల హనుమంతరావు, ఈవూరి శ్రీనివాసరెడ్డి మంత్రికి వివరించారు. దీంతో మంత్రి అధికారులతో సమావేశమై సూచనలు చేశారు.

చెత్త సేకరణను పర్యవేక్షించాలి



అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న కమిషనర్ అభిషేక్ అగస్త్య

ఖమ్మంమయూరిసెంటర్: ప్రతీ రోజు డివిజన్లలో ఇంటింటి చెత్త సేకరణను అధికారులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు పర్యవేక్షించాలని కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య అన్నారు. మంగళవారం కేఎంసీలో పారిశుద్ధ్య పనులపై అధికారులతో కమిషనర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... కార్మికుల హాజర్‌ను పరిశీలించాలని, క్రమం తప్పకుండా విధులకు హాజరయ్యేలా చూడాలన్నారు. నగరంలో ఎక్కడా చెత్తపాయింట్లు లేకుండా చెత్త సేకరణ జరగాలన్నారు. చెత్త సేకరణ వాహనాలు రాలేదంటూ ఒక్క ఫిర్యాదు కూడా రావద్దంటూ హెచ్చరించారు. జటాయు వాహన సామర్థ్యాన్ని పెంచాలన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ కె.శ్రీనివాసరావు, అసిస్టెంట్ కమిషనర్ అనిల్‌కుమార్, శానిటరీ సూపర్‌వైజర్ సాంబయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

వేతనాలు సకాలంలో చెల్లించాలి

ఖమ్మంమయూరిసెంటర్: వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వం కనీస వేతనాలు అమలు చేసి, వేతనాలు సకాలంలో చెల్లించాలని టీయూసీఐ రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎల్.పద్మ డిమాండ్ చేశారు. మంగళవారం టీయూసీఐ జిల్లా కమిటీ సమావేశం రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... భవన నిర్మాణ కార్మికులకు ఇచ్చే పథకాల చెల్లింపులను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించాలనే ప్రతిపాదనలు తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రమాద బీమాకు రూ.10 లక్షలు, సహజ మరణానికి రూ.5 లక్షలు,పెళ్లి, డెలివరీ కానుకను రూ.లక్షకు పెంచాలని కోరారు. కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాల్లో పనిచేస్తున్న నాన్ టీచింగ్ ,వర్కర్స్ కు కనీస వేతనం రూ.26 వేలు చేయాలని, ఖాళీలన్నీ భర్తీ చేసి పని భారాన్ని తగ్గించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి జి.రామయ్య, జిల్లా ఉపాధ్యక్షులు డి.శ్రీనివాసరావు, సీవై.పుల్లయ్య, కె.శ్రీనివాస్, సహాయ కార్యదర్శి ఎ.అశోక్, పి.రాందాస్, కోశాధికారి శరత్, లాల్మియా, గోసు పుల్లయ్య, పేరబోయిన వెంకన్న, ధారావత్ సక్రు, శ్రీనివాస్, పుల్లారావు, లక్ష్మీనారాయణ ఉన్నారు.



మాట్లాడుతున్న పద్మ

ఉపాధ్యాయుడికి సన్మానం

నేలకొండపల్లి: ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకున్న మండలంలోని ఆరెగూడెం హెచ్‌ఎం, ఇన్‌చార్జి ఎంఈఓ బి.చలపతిరావును ఎన్‌జీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం రావెళ్ల భవన్‌లో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు, ప్రధాన కార్యదర్శి కెవీ.రెడ్డి, గుడవర్తి నాగేశ్వరరావు, పొన్నగాని భాస్కర్, పెండ్యాల గోపాలకృష్ణమూర్తి, సిరికొండ ఉమా మహేశ్వరీ, బెల్లం లక్ష్మి, నూతక్కి జ్వాలా, శ్రీదేవి, బలుసు ప్రమీలా, సామాల మల్లిఖార్జున్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

కూసుమంచి: మండలంలోని మల్లేపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్రూం ఇళ్లను పూర్తి చేసి అర్హులైన లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేయాలని సీపీఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్ కోరారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి ఈ మేరకు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాధాకృష్ణ, తాళ్లూరి రవి, వెంకటేశ్వర్లు, ప్రతాప్, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

వసతిగృహంలో వైద్యశిబిరం

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలోని ఎన్ఎస్పీ క్యాంపులో గల ఎస్సీ బాలుర(బి) వసతిగృహంలో మంగళవారం వైద్యశిబిరం నిర్వహించారు. అధికారి కోటపాటి రుక్మారావు ఆధ్వర్యంలో జరిగిన క్యాంపులో మామిళ్లగూడెం పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ ఎస్.కృష్ణచైతన్య విద్యార్థులకు వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన విద్యార్థులకు మందులను పంపిణీ చేశారు. వసతిగృహంలో అత్యవసర మందులను గృహ అధికారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం ఎస్.దయామణి, వసతి గృహ నాలుగో తరగతి సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు పక్కనే ఐటీఐ కళాశాల నిర్మించాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

తిరుమలాయపాలెం: మండల కేంద్రంలో మంజూరైన ఐటీఐ కళాశాలను రోడ్డు పక్కనే ఉన్న ప్రభుత్వ భూమిలో నిర్మించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం భారీ ప్రదర్శనతో తహసీల్ ఎదుట ధర్నా నిర్వహించి తహసీల్దార్ విల్సన్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సుధాకర్ మాట్లాడుతూ... మండలంలో 73 గ్రామాలు 40 పంచాయతీలు ఉన్నాయి కాబట్టి ఐటీఐ కళాశాల మంజూరు చేయటం హర్షనీయమని, కానీ భవనాన్ని రోడ్డు పక్కనే ప్రభుత్వ భూమిలో నిర్మిస్తే విద్యార్థులందరికీ సౌకర్యంగా ఉంటుందని అన్ని గ్రామాలకు దగ్గరగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు జస్వంత్ నవీన్, మౌనిక, రేణుక, గోపి, శ్రీనాథ్, మహేష్, నాగరాజు, స్వాతి, కేవీపీఎస్ మండల కార్యదర్శి దాసరి మహేందర్, రాము, స్వాతిముత్యం, వీరస్వామి, వెంకటేష్ పాల్గొన్నారు.

అర్హులకు ఇళ్లు ఇవ్వాలి

తిరుమలాయపాలెం: రెండో విడత ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపికలో రాజకీయ జోక్యం లేకుండా అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి గౌరైపాటి రమేష్ అన్నారు. ఈ మేరకు మంగళవారం పార్టీ ఆధ్వర్యంలో ఎంపీడీఓ సిలార్ సాహెబ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇందిరమ్మ కమిటీ పేరుతో లబ్ధిదారులకు న్యాయం జరగటంలేదని తక్షణమే కమిటీలను రద్దు చేయాలని కోరారు. నాయకులు గౌరైపాటి వీరస్వామి, పోలేపొంగు నాగయ్య, షబ్బీర్, దారమళ్ల శంకర్, మీరా, గౌరైపాటి కృష్ణమోహన్, మల్సూరు పాల్గొన్నారు.

వారోత్సవాలను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న భానుప్రసాద్

నేలకొండపల్లి: తెలంగాణ వారోత్సవాలను విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా నాయకులు కర్నాటి భానుప్రసాద్ పిలుపునిచ్చారు. స్థానిక కర్నాటి కృష్ణయ్య భవన్‌లో మంగళవారం నిర్వహించిన మండల సమితి సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ నెల 15 నుంచి జరిగే వారోత్సవాలను ప్రతీ వాడలో అంగరంగ వైభవంగా నిర్వహించాలని, ప్రజా సమస్యలు పరిష్కారానికి నాయకులు క్షేత్ర స్థాయిలో పర్యటించాలన్నారు. రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకంగా చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి యం.వెంకటేశ్వరరావు, మండల సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్, నాయకులు భాగం నరసింహారావు, కనకబండి సీతారాములు, కవిత, మేకల పుల్లయ్య ఉన్నారు.

ఆటో బోల్తా

ఖమ్మంఅర్బన్: నగరంలోని ఎస్ఆర్ గార్డెన్స్ సమీపంలోని పెట్రోల్‌బంకు వద్ద మంగళవారం ఒక ఆటో అదుపుతప్పి బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న ముగ్గురికి గాయాలు కాగా గాయపడిన వారిని ఆస్పత్రికి తరలించినట్లు తెలిసింది.

సేవాలాల్‌ను ఆదర్శంగా తీసుకోవాలి



జెండా ఆవిష్కరిస్తున్న బానోత్ వీరూనాయక్

ఖమ్మం మామిళ్లగూడెం: ప్రతీ ఒక్కరు సేవాలాల్ మహారాజ్‌ను ఆదర్శంగా తీసుకోవాలని టీఎస్‌టీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బానోత్ వీరూనాయక్ పిలుపునిచ్చారు. సేవాలాల్ సేన 10వ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం ఖమ్మంలో జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో గిరిజన తండాలను పంచాయతీలు చేయటం, 10 శాతం రిజర్వేషన్ కల్పించటంలో సేన పాత్ర ఎంతో ఉందన్నారు. రానున్న రోజుల్లో సేవాలాల్ సేన బంజారా బిడ్డల కోసం పాటుపడాలని కోరారు. సేవాలాల్ సేన జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ కిషన్ నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు భూక్య మంగ్యా, సేవాలాల్ సేన నాయకులు రాజ్‌కుమార్, సురేష్, రామారావు, భిక్కు, సుశీల్ తదితరులు

పంచాయతీ కార్యదర్శి బదిలీ

తిరుమలాయపాలెం: మండలంలోని బచ్చోడుతండా పంచాయతీ కార్యదర్శి జి.విద్యాసాగర్‌ని బోనకల్ మండలంలోని రావినూతల పంచాయతీకి బదిలీ చేసినట్లు ఎంపీడీఓ సిలార్‌సాహెబ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బచ్చోడుతండా కార్యదర్శిపై గ్రామంలో పలు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో విచారణ చేపట్టి జిల్లా అధికారులకు నివేదించడంతో అతనిని బదిలీ చేసినట్లు తెలిపారు.

నేటి నుంచి ఎస్‌బీఐ సేవలు

తిరుమలాయపాలెం: మండల కేంద్రంలో పోలీస్‌స్టేషన్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్‌బీఐ బ్రాంచ్‌లో బుధవారం నుండి సేవలు ప్రారంభమవుతాయని బ్రాంచ్ మేనేజర్ తేజావత్ చేతన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సేవల ప్రారంభానికి మండల అధికారులతో పాటు మండల ప్రజలు పాల్గొనాలని, బ్యాంకు ఖాతాలు తీసుకోవాల్సిన వారు ఆధార్, పాన్‌కార్డు, పాస్‌ఫొటోతో సంప్రదిస్తే ఖాతాలు ఇస్తామని పేర్కొన్నారు.

రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్‌లో ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న యాజమాన్యం

ఖమ్మం స్పోర్ట్స్: మహబూబ్‌నగర్‌లో ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో నగరంలోని కవిత మెమోరియాల్ డిగ్రీ కళాశాలకు చెందిన క్రీడాకారులు ప్రతిభ చాటుకున్నారు. కళాశాలలో చదువుతున్న ఎస్.గోపిచంద్ 400, 4 (ఇన్‌టూగుర్తు) 400 మీటర్ల పరుగులో వరుసగా ప్రథమ స్థానంలో నిలువగా డి.వివేక్‌చంద్ర 110, 400 మీటర్ల హార్డిల్స్‌లలో ప్రథమ స్థానాలు కైవసం చేసుకున్నాడు. ఎస్‌కె.ఆఫ్రీన్ 800 మీటర్ల పరుగు, మిడ్‌రిలేలో వరుసగా ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ మేరకు రాష్ట్ర స్థాయి పోటీల్లో కళాశాల విద్యార్థులు రాణించడంపై కరస్పాండెంట్ కోటా అప్పిరెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ కేవీ.రమణరావు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఎం.రంగారావు, పీడీ జె.ఉపేందర్, అధ్యాపకులు ఆర్.పాపారావు, ఎండి.ఫర్వేజ్ తదితరులు క్రీడాకారులను అభినందించారు.

కాళోజీ సేవలు మరువలేనివి

ప్రజాకవి కాళోజీ నారాయణరావు సేవలు మరవలేనివని పలువురు అన్నారు. కాళోజీ జయంతి సందర్భంగా మంగళవారం తెలంగాణ భాషా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కార్యాలయాలు, విద్యాసంస్థల్లో ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. – సాక్షినెట్‌వర్క్



ఖమ్మంమయూరిసెంటర్: కేఎంసీ కార్యాలయంలో..



నేలకొండపల్లి: మండల పరిషత్ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న అధికారులు



తిరుమలాయపాలెం: పిండిప్రోలులో..



ఖమ్మంవ్యవసాయం: ఖమ్మం విద్యుత్ సర్కిల్ కార్యాలయంలో..



రఘునాథపాలెం: మహిళా డిగ్రీ కళాశాలలో.



రెజొనెన్స్ శ్రీనగర్‌లో..



ఖమ్మం సహకారనగర్: శ్రీచైతన్య పాఠశాలలో..



న్యూవిజన్‌లో..



త్రివేణిలో..